అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి: ఇంజినీరింగ్, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల మధ్య సమన్వయం లేనందునే సమస్యలు తలెత్తున్నాయన్నారు. డ్రైనేజీ లైన్ వేసిన అనంతరం రోడ్డు పనులు చేపట్టడంతో స్థానికులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని సాయిరెడ్డి కాలనీలో పోచమ్మ అమ్మవారి ఆలయ 6వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతోపాటు హోమాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సాయిరెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు దిలీప్, ఉపాధ్యక్షులు శ్రీలతరెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయకుమార్, సహదేవుడు, ప్రతాప్‌రెడ్డి, దివ్యవాణి, సంతోషరెడ్డి, లక్ష్మారెడ్డి, సాగర్‌రెడ్డి, ఆలయ అర్చకులు నాగేశ్వరసాయి శర్మతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాకంబరీ అవతారంలో నిమిషాంబికా దేవి



బోడుప్పల్: బోడుప్పల్ శ్రీ మాతా నిమిషాంబికాదేవి అమ్మవారు శాకంబరీగా అవతరంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూర లతో తోరణాలు కట్టి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, సంగు శ్రీనివాస్, కోశాధికారి రమేష్, శ్రీనివాస్ రావు. ట్రస్ట్ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి



బీఎస్పీ నేతల కొవ్వొత్తుల ప్రదర్శన

మల్లాపూర్: బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్ స్ట్రాంగ్ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలం అనితరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నాచారంలో ఉప్పల్ నియోజకవర్గం బీఎస్పీ ప్రధాన కార్యదర్శి మింద్రాల నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్. కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్,ఉప్పల్ ఇన్‌చార్జి కుమార్,బాబు, ప్రభాకర్, గౌసియా భేగం, ఆంజానేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేస్తున్న అంజయ్య మాదిగ

కుషాయిగూడ: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. మాదిగల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ అవిశ్రాంత పోరాటం సాగిస్తుందన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పరమేశ్, ఇంజ మల్లేష్, పంగ యాకయ్య, నర్సింగరావు, యాదగిరి, దుర్గయ్య, రాజు, లింగం, జయరాజు, సునీత, స్వర్ణలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ట్రాఫిక్ పోలీసుల శ్రమదానం



గుంతలను పూడ్చుతున్న ట్రాఫిక్ పోలీసులు

ఉప్పల్: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉప్పల్ చౌరస్తాలోని రోడ్డు ధ్వంసమైంది. ఈ విషయాన్ని పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ, అర్అండ్‌బీ అధికారుల సమన్వయ సమావేశాల్లో వారి దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోలేదు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ట్రాఫిక్ పోలీసులే ఆదివారం వరంగల్ జాతీయ రహదారిపై గుంతలను మట్టి, రాళ్లు వేసి పూడ్చి వేశారు. ఈ విషయాన్ని ప్రయాణికుడు ఒకరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ట్రాఫిక్ పోలీసుల శ్రమదానం, చౌరవపా నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తూ పోస్టులు పెడుతున్నారు.

నగదు రహిత మీ సేవ

అధిక వసూళ్ల నివారణకు ప్రభుత్వ కొత్త విధానం

- జవాబుదారీతనాన్ని పెంచడమే ప్రధాన ధ్యేయం
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపకల్పనతో అక్రమాలకు చెక్
- గ్రేటర్ సహా శివారు జిల్లాల్లో 1,327 మీ సేవ కేంద్రాలు

సాక్షి, సిటీబ్యూరో: మీ సేవ కేంద్రాల నిర్వహణలో అధిక వసూళ్లకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. జవాబుదారీతనం ఉండాలని.. ప్రజలు నేరుగా డబ్బు చెల్లించకుండా.. క్యాష్‌లెస్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. మీ సేవ కేంద్రాల ప్రారంభం నుంచి నేరుగా డబ్బు చెల్లింపులు జరిగాయి. దీంతో నిర్వాహకులు ఇష్టానుసారంగా డబ్బు వసూళ్లు చేస్తున్నారని సంబంధిత అధికారులకు అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది.

గ్రేటర్ సహా శివారు జిల్లాల్లో 1,327 కేంద్రాలు

ఒక్క మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోనే 306 మీ సేవ కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని మీ సేవ కేంద్రాల్లో క్యూఆర్ స్కాన్ కోడ్ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. దరఖాస్తుదారు ఏ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేశారో.. అందుకు కోసం ప్రభుత్వం కేటాయించిన ధర మేరకు ఫోన్‌కు లింక్ వస్తోంది. ఆమేరకు డబ్బు చెల్లించాల్సి ఉంటోంది.

అధిక వసూళ్లకు అడ్డుకట్ట..

మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడకుండా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు రోజుకు 10 దరఖాస్తుల వరకు ఫోన్ ద్వారా క్యూఆర్ స్కాన్‌తో డబ్బు చెల్లించడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తుదారులు ఎన్నిసార్లు అయినా స్కాన్ చేయవచ్చు. గతంలో ఏ దరఖాస్తుకు ఎంత డబ్బు తీసుకునేవారో తెలియకుండా ఉండేది. ఇక నుంచి దరఖాస్తుదారు ఎంత రుసుం చెల్లిస్తున్నారో తెలిసిపోతుంది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త విధానంతో అధిక వసూళ్లకు అడ్డుకట్టపడుతుంది.

ప్రభుత్వ ఆదేశాలతో..

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రేటర్ సహా శివారులోని మీ సేవ కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుంను వారికి తెలిసేలా క్యూఆర్ స్కాన్ అమలు చేస్తున్నట్లు సంబంధిత అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. తద్వారా ఎంత రుసుం చెల్లించారో చూసుకోవడానికి అవకాశం ఉంటుందంటున్నారు. ఈ విధానంతో అధిక వసూళ్లకు ఏమాత్రం ఆస్కారం తావుండదని పేర్కొంటున్నారు.

గతంలో ఇష్టారాజ్యంగా..

ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాల్లో నిర్వాహకులు ఇప్పటివరకు ఇష్టారాజ్యంగా వ్యవహరించేందుకు వీలుండేది. గ్రేటర్ సహా శివారు రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలలోని పలు మీ సేవ కేంద్రాల్లో ధ్రువ పత్రాల కోసం అధిక రుసుం వసూలు చేసిన సంఘటనలు కోకొల్లలు. ప్రభుత్వం ఏ పథకం చేపట్టినా మీ సేవ కేంద్రాల ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి రావటంతో...గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రజలు తమ అవసరాల నిమిత్తం అధిక రుసుం వసూలు చెల్లించాల్సి వచ్చింది. మీ సేవ కేంద్రాల్లో సిటిజన్ చార్ట్ ఉన్నా.. వాటిని నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కమ్యునిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లా రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ శ్రీ సాయినగర్‌లో ఆదివారం నూతన కమ్యూనిటీ హాల్‌ను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ శుభాష్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లా రెడ్డి మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధిలో పలు మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. మేడ్చల్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు బండారి రవీందర్, కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భవానీనగర్‌లో స్పీడ్ బేకర్స్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న భవానీనగర్ కాలనీవాసులు

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో స్పీడ్ బేకర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి భవానీనగర్ కాలనీ వెల్ఫేర్ ఆసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. భవానీనగర్ కమాన్ నుంచి యువకులు అతి వేగంగా వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ రోడ్డులో కూరగాయల మార్కెట్‌కు అనుమతి ఇవ్వొదని, రోడ్ నెంబర్ 17లో మంచి నీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

నేడు మల్కాజిగిరికి ఎంపీ ఈటల రాజేందర్ రాక



లక్ష్మీసాయి గార్డెన్స్‌లో సమావేశమైన బీజేపీ నేతలు

గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సోమవారం లక్ష్మీసాయి గార్డెన్స్‌లో నిర్వహించనున్న కృతజ్ఞత సభకు హాజరు కానున్నట్లు మల్కాజిగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి భానుప్రకాష్ తెలిపారు. ఆదివారం లక్ష్మీసాయి గార్డెన్స్‌లో కార్పొరేటర్‌లు శ్రవణ్‌కుమార్, రాజ్యలక్ష్మీ, మల్కాజిగిరి కన్వీనర్ డిఎన్. వెంకటేష్‌తోపాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు నిర్వహించే సభకు ఈటల రాజేందర్ హాజరై ప్రజలకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మల్కాజిగిరి ప్రజలు, కుల సంఘాలు, సంక్షేమ సంఘాలు, బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గాయని రేవతికి సత్కారం



మౌలాలి: రఘు మ్యూజికల్ ఈవెంట్స్ లక్ష్మణ్, రఘు ఆధ్వర్యంలో శనివారం రాత్రి మోద్రన్ ఆఫీసర్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించిన జేసుదాసు గాన మధురిమలు కార్యక్రమంలో సినీ సంగీతా విభావరిలో పాటలు పాడిన వింజమూరి రేవతిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మీ శాంతి, శ్రీరాణి, మోహన్‌రావు, సత్యం, కులకర్ణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే దోమల నివారణ



మాట్లాడుతున్న ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్

ఉప్పల్: సమష్టి కృషితోనే దోమలను నివారణ సాధ్యమని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులకు కాలనీలు, బస్తీ వాసులు సహకరించాలని కోరారు. ఆదివారం ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ ఆంజనేయులు, కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి కలిసి గాంధీనగర్‌లో దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌సి మాట్లాడుతూ ఇంట్లోను, ఇంటి పక్కల, వీధుల్లో నీటి నిల్వలు, చెత్త ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీటి వల్ల చికెన్ గున్యా, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీ ఆంజనేయులు, ఎంటమాలజిస్ట్ నరేష్ రెడ్డి, డిఈ చందన, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నిర్మళ నృత్యనికేతన్ గురువు విజయ లక్ష్మీ శిష్య బృందం భరత నాట్య ప్రదర్శన ఆహుతులను కట్టి పడేసింది. వినాయక స్తోత్రం, అన్నమాచార్య కృతి, రామదాసు కృతి, సరస్వతి కీర్తన, తరంగం, పురంధర దాసు కీర్తన, జయదేవ అష్టపడి పదం, శివ పంకాహార్షి, మంగళ హారతి తదితర అంశాలను హిమశ్రీ, కావ్య రోషిత, తన్మయి, తన్విత, కీర్తియుక, శ్రీనిధి, సంజన ప్రదర్శించి మెప్పించారు.

కేన్సర్ బాధితులకు అన్నదానం

మల్లాపూర్: రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిలోఫర్ ఆస్పత్రి వద్ద కేన్సర్ బాధితులకు నాచారం డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి అన్నదానం చేశారు. కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగ రిమాండ్

ఉప్పల్: ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిలుకానగర్ కుమ్మరికుంట ప్రాంతానికి చెందిన కాంత్రి నాగేందర్ రెడ్డి లేబర్‌గా పని చేసేవాడు. చెడు వ్యసనాలకు బానిసైన అతను చిలుకానగర్ పరిధిలో ఆటో చోరీకి పాల్పడ్డాడు. వాహన యాజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన ఉప్పల్ పోలీసులు ఆదివారం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

యువతి అదృశ్యం



శిల్ప (ఫైల్)

అల్వాల్: ఓ యువతి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. వరంగల్ జిల్లా, పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన ఆర్. శ్రీనివాస్, శ్రీలత దంపతులు నగరానికి వలస వచ్చి డిఫెన్స్ కాలనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వీరి కుమార్తె శిల్ప (21) టైరింగ్ పని చేస్తుంది. ఈ నెల 6న నేరేడ్‌మెట్‌లోని ఓ ట్రావెల్స్ సంస్థలో ఉద్యోగం కోసం మాట్లాడి వస్తానని బయటికి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తల్లి శ్రీలత నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంటి తాళాలు పగుల గొట్టి చోరీ

మేడిపల్లి: దైవ దర్శనానికి వెళ్లి వచ్చేలోగా ఇంటి తాళాలు పగుల గొట్టి 4తులాల బంగారు ఆభరణాలు, రూ.2లక్షల నగదు, 40తులాల వెండి వస్తువులు చోరీకి గురైన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు..బోడుప్పల్ గ్రీన్‌సిటీ కాలనీకి చెందిన రమేష్ మెటీరియల్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 3న కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలం వెళ్లాడు. ఆదివారం తెల్లవారు జామున ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి ఉండడం కనిపించింది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న బంగారు గలతో పాటు, రూ.2లక్షల నగదు, వెండి వస్తువులు కనిపించక పోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

మల్లాపూర్: దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ చుట్టు పక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెనోఖర్ అన్నారు. ఆదివారం ఉదయం దోమల నివారణపై నాచారం ఇందిరానగర్‌లో అవగాన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూల కుండీలు, కొబ్బరి బొండాలు, పాత సామన్లలో నీటిని ఎప్పటి కప్పుడు తొలగించాలని సూచాంచారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎస్ఈ రజిని డీసీ ముకుందరెడ్డి, ఏఎంహెచ్‌వో రమేష్, ఎంటామాలజీ ఏఈ రమేష్, సూపర్‌వైజర్ రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయించండి

మల్లాపూర్: నాచారం డివిజన్‌లో గత 7 నెలలుగా నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నాచారంలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాఘవేంద్రనగర్ కాలనీలో వర్షాకాలంలో నీళ్లు నిలుస్తున్నాయని సమస్య పరిష్కారం కోసం పైప్‌లైన్ వేసినా ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదన్నారు. నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించాలన్నారు. దీనిపై జోనల్ కమిషనర్ స్పందిస్తూ పలు సూచనలు చేశారు కార్యక్రమంలో కాప్రా డీసీ ముకుందరెడ్డి, నాచారం ఏఈ లింగారావు, బీఆర్ఎస్ నేతలు సాయిజెన్‌శేఖర్, ముత్యంరెడ్డి,విఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, సంజన్న, బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్ తదిరులు పాల్గొన్నారు.

ఇళ్లలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న బొజ్జ రమేష్

మల్లాపూర్: ఇళ్లలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలని దళిత జనసమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నాచారంలోని డీజేఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు పని ప్రదేశంలో అనేక రకాలుగా వివక్షకు గురవుతున్నారన్నారు. ఇంటి పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సామాజిక భద్రత కల్పించాలని కోరారు. మహిళలపై మానసిక శరీరక వేధింపులు అత్యాచారాలు నివారించాలన్నారు.డిల్లీ, కేరళ, గోవా, తమిళనాడు, రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షమ పథకాలను రాష్ట్రంలోనూ అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, ఫీఎఫ్ఐ కల్పించి సంక్షమ బోర్డు ఏర్పాటు చేసి. గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత జన సమితి నేతలు ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, పరమేశ్వర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరితనం శాపం కాకూడదు

తోడు నీడ రాజేశ్వరి



సాక్షి, సిటీబ్యూరో: తోడు తప్పనిసరి అవసరమని, ఏ కారణం చేతనైనా ఒంటరి వాళ్లం అయితే ఏ వయసులోనైనా తోడు వెదుక్కోవడంలో తప్పు లేదని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం తోడు నీడ నిర్వాహకులు రాజేశ్వరి అన్నారు. హబ్సిగూడలోని కిన్నెర గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన పరిచయ వేదికలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దలకు తోడును అందించడానికి ఆవిర్భవించిన తమ సంస్థ ఏర్పాటై 15ఏళ్లు కావస్తోందని ఇప్పటిదాకా దాదాపు 500 మంది దాకా జంటగా మారేందుకు తోడ్పాటు అందించామన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో కూడా పెద్ద వయసులోని ఒంటరి మహిళలు జంట కట్టే విషయంలో అపోహలు సంకోచాలను వీడకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఆమె పెద్దలకు చట్టప్రకారం ఉన్న హక్కులపై వివరించారు. కార్యక్రమానికి సింగిల్స్ పెద్ద సంఖ్యలో 'సీనియర్ సిటిజన్స్ హాజరయ్యారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ అంబేడ్కర్ భవన్‌లో సునీత హోమియోపతి, ఆయుష్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో కత్తి చిన్నమ్మ స్మారక ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ హోమియోపతి వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం కీళ్ల వ్యాధులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎన్. బాబు కత్తి, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు వెంకటప్రసాద్ కార్యదర్శి కర్రె శంకర్, ముఖ్య సలహాదారుడు పీజీ.సుదర్శన్, నరసింహా, టీబీ నరసింహా,వర్కింగ్ ప్రెసిండెంట్ జితేందర్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి



మాట్లాడుతున్న ఆర్ఆర్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు

కుషాయిగూడ: తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించడమేగాక తమను బెదిరిస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాలని ఆర్ఆర్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు ఆర్ రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన చర్లపల్లి పారిశ్రామికవాడలో విలేకరులతో మాట్లాడుతూ చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్–2లో బాలాజీ హీట్ రీడర్స్‌కు సంబంధించి 538 గజాల స్థలం ఉంది. అందులో 450 గజాల స్థలాన్ని కంపెనీలోని ఓ డైరక్టర్ జీపీ హోల్డర్ ఆనంద్ వద్ద కొనుగోలు చేసి గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అందులో 50 చదరపు మీటర్ల స్థలాన్ని తాము అప్పటికే జీపీ హోల్డర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. సదరు స్థలాన్ని ఆక్రమించేందుకు యాప్రాల్‌కు చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి యత్నిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో రౌడిలతో వచ్చి తమ ప్రహరీని కూల్చివేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అతడి నుంచి తమకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై ఐలాతో పాటు, పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు.

ఈడెన్ ప్రేయర్ చర్చిలో ఫెలోషిప్ సమావేశం



దైవ సందేశం ఇస్తున్న పాస్టర్ విజయ్‌కుమార్

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలోని ఈడెన్ ప్రేయర్ మినిస్ట్రిస్‌లో ఆదివారం యూత్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ రేవ డాక్టర్ విజయ్‌కుమార్, తిమోతి, సుశీల ప్రభాకర్ హాజరై దైవ సందేశాన్ని వినిపించారు. కార్య క్రమంలో యూత్ ఫెలోషిప్ నిర్వాహకులు నరేష్, వల్లీ, ఫిలిఫ్ జోయిల్, సెల్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.